నేటి నుంచి సమగ్ర ఇంటింటి సర్వే

మేడ్చల్, నవంబర్ 5 : ఇంటింటి సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే మేడ్చల్ మండలంలో బుధవారం నుంచి ప్రారంభం అవుతుందని ఎంపీడీవో వసంత లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార సేకరణకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు.

కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 5 : ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని దమ్మాయిగూడ కమిషనర్ నాగమణి అన్నారు. ఇంటింటి కుటుంబ సర్వేపై 14 మంది సూపర్ వైజర్లు, 141 మంది ఎన్యూమరేటర్లకు మాస్టర్ ట్రైనర్ తారశ్రీ మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటేశం, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

కాప్రా, నవంబర్ 5 : కాప్రా, ఏఎస్‌రావునగర్, చర్లపల్లి, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ, మల్లాపూర్, నాచారం డివిజన్ల పరిధిలో నేటి నుంచి ప్రారంభం కానున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేకు కాప్రాసర్కిల్ ప్రజలు సహకరించాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ కోరారు. మంగళవారం ఆయన సర్కిల్ కార్యాలయంలో మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో మొత్తం 869 మంది ఎన్యుమరేటర్లను వినియోగించనున్నామని, ప్రతి పది మంది ఎన్యుమరేటర్లకు ఒకరు చొప్పున 87 మంది సూపర్‌వైజర్లు విధులు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే వార్డుకు ఒకరు చొప్పున జీహెచ్‌ఎంసీ అధికారి సర్వేను పర్యవేక్షిస్తారని తెలిపారు. ప్రతి ఎన్యుమరేటరు 150-175 కుటుంబాల వివరాలను సేకరిస్తారని అన్నారు. మొదటి రెండు రోజులు కుటుంబాలను గుర్తించి ఇండ్లకు స్టిక్కర్లు వేస్తారని, 9వ తేదీ నుంచి ఇంటింటికీ తిరిగి కుటుంబాలనుంచి వివరాలు సేకరిస్తారని తెలిపారు. కాప్రాసర్కిల్‌లో మొత్తం లక్షా 40వేల కుటుంబాలున్నట్లు ప్రభుత్వం వద్ద ఉన్న రికార్డులు తెలుపుతున్నాయని, వాస్తవ సంఖ్య సర్వేలో వెల్లడవుతుందని అన్నారు.

ప్రతాపసింగారంలో సుధీర్‌రెడ్డి పర్యటన

పోచారం మున్సిపాలిటీ ప్రతాపసింగారంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డితో కలిసి చైర్మన్ కొండల్‌రెడ్డి అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. పరిశుభ్రత, పచ్చదనం, జంక్షన్ అభివృద్ధి, గోడలపై రాసిన ప్రజా చైతన్య చిత్రాలను, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కల తొలగింపు పనులను పరిశీలించారు. బద్దం కుమార్, ప్రభాకర్‌గౌడ్, కృష్ణ, మల్లేశ్ పాల్గొన్నారు. – ఘట్‌కేసర్, నవంబర్ 5

బీసీ కమిషన్ పర్యటన వాయిదా

మేడ్చల్, నవంబర్ 5 : ఈ నెల 7వ తేదీన రంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో జరగాల్సిన బీసీ కమిషన్ పర్యటన వాయిదాపడింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించే రిజర్వేషన్ల దామాషా విషయంలో పార్టీలు, ప్రజల నుంచి అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలు, స్వీకరించడానికి ఏర్పాటు చేసిన బహిరంగ వాయిదా పడినట్లు బీసీ అభివృద్ధి అధికారి ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటన ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని అన్నారు.

ఐకమత్యానికి ప్రతీక సదర్ ఉత్సవాలు

గుండ్లపోచంపల్లిలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

● మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, నవంబర్ 5 : రాజకీయాలకు అతీతంగా యాదవ సోదరులు సదర్ ఉత్సవాలు జరుపుకోవడం ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో యాదవ్ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. యాదవులు ఎంతో గొప్పగా నిర్వహించుకునే సదర్ వేడుకలు పార్టీల కతీతంగా ఒకే వేదికపై దున్నపోతులతో జరుపుకోవడం శుభ పరిణామమన్నారు. ఈ గడ్డపైన పుట్టిన తాను ఇక్కడి అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. యాదవుల కోరిక మేరకు గుండ్లపోచంపల్లిలో యాదవ సంఘం భవనం నిర్మిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, జైపాల్ రెడ్డి, హేమంత్‌రెడ్డి, సాయిపేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సురేందర్, సంజీవగౌడ్, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తపస్ నేతలు

మేడ్చల్ కలెక్టరేట్, నవంబర్ 5 : పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే చెల్లించాలని, పీఆర్‌సీని ప్రకటించాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్మాగ్రహ దీక్షను చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ గౌతమ్‌కు మెమోరండం అందజేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, రాజ్‌కుమార్, నాయకులు రామాదేవి, సురేందర్, గోపాల్, రమేశ్, వెంకటేశ్, సంగమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కీసర గ్రామ కంఠం భూమి సర్వేపై హర్షం

హర్షం వ్యక్తం చేస్తున్న కీసర నేతలు

కీసర, నవంబర్ 5; కీసరలోని శ్రీ ప్రసన్నంజనేయస్వామి గ్రామ కంఠం భూమిని అధికారులు సర్వేచేసి మార్కింగ్ చేయడంతో ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలల నుంచి కీసరకు చెందిన ఓ బీఆర్ఎస్ నేత జూపల్లి అశోక్ శ్రీ ప్రసన్నంజనేయ స్వామికి సంబంధించిన గ్రామ కంఠం భూమి కబ్జాకు గురవుతుందని జిల్లా కలక్టరేట్, కీసర మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో పలుమార్లు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వ సర్వేయర్ ఉన్నతాధికారుల ఆదేశాలతో కీసరలోని శ్రీ ప్రసన్నంజనేయస్వామి భూమి సర్వేనంబర్ 327లో సర్వే చేసి మార్కింగ్ చేసి హద్దులు చూయించారు. మంగళవారం పలు పార్టీలకు చెందిన నేతలు ఆ భూమిని ప్రజల అవసరాల కోసం ప్రసన్నంజనేయ స్వామి ఆలయానికి ఉంచాల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కీసర మాజీ వైస్ ఎంపీపీ జలాల్‌పురం సత్తిరెడ్డి, నేతలు తటాకం లక్ష్మణ్‌శర్మ, జూపల్లి అశోక్, చిక్కుడు రమేశ్, జూపల్లి రవీందర్, నల్లా వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, నర్సింహాచారీ పాల్గొన్నారు.

సుప్రీం తీర్పును గౌరవించి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న మేడి పాపయ్యమాదిగ

ఉప్పల్, నవంబర్ 5 : సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ, ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ అన్నారు. వర్గీకరణ అమలు దిశగా జనవరి 19న చలో హైదరాబాద్ నిర్వహిస్తామన్నారు. హబ్సిగూడలోని సుప్రబాత్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడి పాపయ్య, గౌరవ అధ్యక్షుడు సంద్రపల్లి వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ.. గ్రామం నుంచి నగరం వరకు సంఘటితం చేస్తామని, హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కావస్తున్న ఎస్సీల సంక్షేమంలో ఎలాంటి పురోగతి లేదని అన్నారు. ఎస్సీ వర్గీకరణను నిర్లక్ష్యం చేస్తున్నారని, కనీసం ఎస్సీ వర్గీకరణ, మాదిగల అభ్యున్నతిపై ఎలాంటి ఊసేలేదని తెలిపారు. వర్గీకరణ చేపట్టకపోవడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని, ఎస్సీ వర్గీకరణ చేపట్టేవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని కోరారు. మాదిగల వాటా కోసం గ్రామస్థాయి వరకు పాదయాత్ర చేపడతామని అన్నారు. నగరంలో జనవరి 19న సభను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గెలవయ్య, నాగారపు బాబు మాదిగ, బాబురావు, వెంకటేశ్వర్లు, రుక్కమ్మ, మోహన్, శంకర్, వివిధ జిల్లాల నుంచి పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్ 3లో బ్యాడ్మింటన్ టోర్నమెంట్

రమేశ్ పిల్లలమర్రి

నేరేడ్‌మెట్, నవంబర్ 5: బ్యాడ్మింటన్‌పై ఆసక్తి ఉన్న క్రీడాకారులందరూ పేరును నమోదు చేసుకోవాలని టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరి పిల్లలమర్రి రమేశ్ మంగళవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఓపెన్ అండర్ 11, 13 బాడ్మింటన్ టోర్నమెంట్ జరగనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ నాగోలులోని ఆర్ 3 (ఎస్ జోన్) బ్యాడ్మింటన్ అకాడమీలో జరగనున్నట్లు చెప్పారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, మేడ్చల్ మల్కాజిగిరి బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త, జనరల్ సెక్రటరి ప్రభాకర్ భాస్కర్, కోశాధికారి వికాస్ హర్ష యాదవ్ హాజరుకానున్నట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతులతో పాటు ప్రసంసా పత్రాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు నవంబర్ 11వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. వివరాలకు ఫోన్ నం. 9849909992లో సంప్రదించాలని కోరారు.

ఆటో కార్మికుల ధర్నాలో కేటీఆర్‌తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నగరంలోని ఇందిరాపార్కు వద్ద జరిగిన ఆటో కార్మికుల మహాధర్నాలో రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావుతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. – కాప్రా

పట్టుదలతో చదివితే.. ఒక్కసారికే సివిల్స్ సాధన

రిఫ్లెక్షన్స్ అకాడమీ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సీఎంఆర్ కరస్పాండెంట్ శ్రీశైలంరెడ్డి, ప్రిన్సిపాల్ ఏఎస్ రెడ్డి, అకాడమీ చీఫ్ మెంటర్ వివేకానంద, డైరెక్టర్ రమణ ముప్పాళ్ల

మేడ్చల్, నవంబర్ 5 : పట్టుదలతో చదివితే ఒక్కసారికే సివిల్స్ సాధించవచ్చని రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటర్, రక్షణ మంత్రిత్వ శాఖ సహాయ డైరెక్టర్ డాక్టర్ వివేకానంద అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఈసీ కళాశాలలో మంగళవారం నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే, రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా మంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ సాధించడం ఐఐటీ లాంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో చదివిన వారితోనే సాధ్యమవుతుందని భావిస్తారని, అలాంటి అపోహలకు పోవద్దన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివిన విద్యార్థులు కూడా ఎంతో మంది యూపీఎస్‌సీ సాధించారన్నారు. సరియైన మార్గదర్శకత్వంలో చక్కటి ప్రణాళిక రూపొందించుకొని, పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తే రోజుకు 8 గంటలు చదివితే చాలన్నారు. రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ శ్రీరమణ ముప్పాళ్ల మాట్లాడుతూ యూపీఎస్సీని ఆరుసార్లు రాయవచ్చని, ప్రతి ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ వస్తుందని, 21 సర్వీసులకు సంబంధించి వెయ్యిపై చిలుకు పోస్టులు ఉంటాయని తెలిపారు. ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ అని మూడు దశల్లో అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే సునాయసంగా ప్రతిదశను దాటవచ్చని తెలిపారు. సీఎంఆర్ ఈసీ ప్రిన్సిపాల్ శ్రీనివాసుల రెడ్డి , విద్యా సంస్థల కార్యదర్శి, కరస్పాండెంట్ చామకూర శ్రీశైలంరెడ్డి, సీఎంఆర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ హెడ్ విజయ్ కార్తీక్, తెలంగాణ పబ్లికేషన్స్ మేనేజర్ గణేశ్, అసిస్టెంట్ మేనేజర్ కేఆర్ ప్రసాద్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని డిప్యూటీ సీఎంకు వినతి

రామంతాపూర్, నవంబర్ 5 : ఎన్నో ఏండ్ల నుంచి డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని మురుగు వాసనతో అవస్థలు పడుతున్నామని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ రామంతాపూర్ బాలకృష్ణానగర్ కాలనీ వాసులు, జర్నలిస్ట్ విజయోందర్‌రెడ్డి మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించారు. తక్షణం చర్యలు చేపట్టాలని కోరామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున డ్రైనేజీ నిర్మాణం కోసం రూ. 71 లక్షలు మంజూరు చేయ్యాలని విజ్ఞప్తి చేశారు. అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

డివిజన్‌లోని అన్ని కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

కాలనీవాసులతో కార్పొరేటర్ గీతాముదిరాజ్

ఉప్పల్, నవంబర్ 5 : డివిజన్‌లోని అన్ని కాలనీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. బీరప్ప గడ్డ ప్రాంతంలో మంగళవారం అధికారులతో కలిసి పర్యటించి, కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఎల్టక్రికల్ స్తంభాలు తొలగించి, సిమెంట్ పోల్స్ ఏర్పాటు వేయాలని, లోప్రెషర్ నీటి సమస్య, సీవరేజీ పైపులైన్ సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డీఈ, ఏఈ, కాలనీ అధ్యక్షుడు జగన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఉన్నతాధికారులు

ప్రతాపసింగారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి

ఘట్‌కేసర్, నవంబర్ 5 : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాపసింగారం, చౌదరిగూడ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలను స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి, డైరెక్టర్ జి.రమేశ్, డీఈఓ విజయకుమారి పర్యటించి మంగళవారం పరిశీలించారు. 3,6,9 తరగతి విద్యార్థులను నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పై వివిధ ప్రశ్నలను అడిగి తెలుసుకొని అభినందించారు.10వ తరగతి విద్యార్థులను ఎస్ ఏ1 లో చూపిన ప్రతిభను గుర్తించి అభినందించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి నాణ్యతను పరిశీలించారు. మండల విద్యాధికారి శ్రీధర్, మోనిటరింగ్ అధికారి రవీందర్‌రాజు పాల్గొన్నారు.

సీఎం ఆర్ఎఫ్ మంజూరు పత్రాలు అందజేత

బాధితులకు సీఎం ఆర్ఎఫ్ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 5 : ఆరోగ్య సమస్యలతో వినాయకనగర్ డివిజన్‌లో నివాసం ఉంటున్న బాధితులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబాలకు సీఎం ఆర్ఎఫ్ మంజూరు పత్రాలను అందజేశారు. వినాయకనగర్ డివిజన్‌కు చెందిన నవ్యకు రూ. 8500, జ్ఞానేశ్వర్ గౌడ్‌కు రూ.13,500, పాండుకు రూ. 60వేలు విలువగల మంజూరు పత్రాలను మంగళవారం అందజేశారు.

రోడ్డు వేయాలని పంచాయతి కార్యదర్శికి వినతి

వినతిపత్రం అందజేస్తున్న కేశవరం గ్రామస్తులు

శామీర్‌పేట, నవంబర్ 5 : కేశవరంలోని కుంట కట్టపై రోడ్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, రైతులు కోరారు. మంగళవారం కేశవరం గ్రామ పంచాయతి కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. కేశవరం కుంట కట్టపై వ్యవస్థాయ పొలాలకు వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో రైతు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అ న్నారు. 100 మందికి పైగా రైతులు రాకపోకలు సాగిస్తార న్నారు. పంట పొలాలకు వరికోత మిషన్, ట్రాక్టర్ వెళ్లేందుకు మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివరించారు. పంచాయతి నిధులు కేటాయించి రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని కోరారు గ్రామస్తులు, రైతులు తప్పెట్ల రాములుగౌడ్, ప్రదీప్ కుమార్, జయమ్మ, శ్రీరాములు, వెంకటేశ్ యాదవ్, కిష్టయ్య, స్వామి, లింగం, జహంగీర్, కృష్ణ, మల్లేశ్, యాదగిరి, నర్సయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ అధ్యక్షుడిగా తిరుమలేశ్

ప్రతిజ్ఞ చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

శామీర్‌పేట, నవంబర్ 5 : శామీర్‌పేట మండల టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షుడిగా తిరుమలేశ్ ఎన్నికయ్యారు. మండల కార్యవర్గ ఎన్నిక శామీర్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా తిరుమలేశ్, ప్రధాన కార్యదర్శిగా కుమార్, కోశాధికారిగా తిరుమల ప్రసాద్, కార్యదర్శులుగా అంజయ్య, నెహ్రూ నాయక్, మనోహర్, మహిళా ఉపాధ్యక్షురాళ్లుగా నాగపూర్ణిమ, మంజులను ఎన్నుకున్నారు. అలాగే మూడుచింతపల్లి అధ్యక్షుడిగా తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కార్యదర్శులుగా నర్సింహ, సయ్యద్ షాబాద్, శ్రీనివాసులను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి మహిపాల్‌రెడ్డి వ్యవహరించారు. జిల్లా కార్యదర్శులు దేవిజా నాయక్, సత్యనారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గురుకులలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్, నవంబర్ 5 : జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ పట్టణ గురుకుల బాలుర పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. డీఈవో కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ పోస్టు ఒకటి, గురుకుల పాఠశాలలో సబార్డినేట్, డే వాచ్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఈ నెల 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఘట్‌కేసర్, నవంబర్ 5 : ఘట్‌కేసర్ లోని బాలాజీనగర్‌లో మంగళవారం రేషన్ దుకాణం నుంచి తరలిస్తున్న బియ్యాన్ని ఎస్ఓటీ పోలీలు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. రేషన్ దుకాణం నుంచి 12 క్వింటాళ్ల బియాన్ని అక్రమంగా తరలిస్తుండగా సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు పట్టుకొని అనంతరం రేషన్ షాపును మూసివేసి బియ్యాన్ని ఘట్‌కేసర్ పోలీస్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నారు.

నేషనల్ త్రోబాల్ పోటీలకు దుద్దడి రాంచరణ్ ఎంపిక

రాంచరణ్‌కు బ్యాగ్‌తో పాటు ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న గ్రామ పెద్దలు

శామీర్‌పేట, నవంబర్ 5 : నేషనల్ త్రోబాల్ పోటీలకు అలియాబాద్ గ్రామానికి చెందిన దుద్దడి రాంచరణ్ ఎంపికయ్యాడు. బుధవారం సాయంత్రం యూపిలో జరిగే పోటీల్లో పాల్గొననున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అలియాబాద్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు తాళ్ల జగదీశ్‌గౌడ్ లగేజీ బ్యాగ్‌తో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం చేయాలనుకునే వారు 7893396467కు సంప్రదించాలి.

వెలగని వీధి దీపాలు..

మల్కాజిగిరి, నవంబర్ 5: వీధి దీపాలు వెలగక పోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్గానగర్‌లో కొన్ని రోజులుగా వీధిదీపాలు వెలగడంలేదు. ఇదే విషయాన్ని అధికారులకు ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారలు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని వారు కోరుతున్నారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

ఉప్పల్, నవంబర్ 5 : రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం వార్డు కార్యాలయం నుంచి ఎర్రగుంట వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాలనీలో రోడ్డు సమస్య పరిష్కారానికి రూ.54 లక్షల వ్యయంతో పనులు చేపడుతున్నామని చెప్పారు. పనులను సత్వరం పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. డీఈ రూప, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు సాయిజెన్ శేఖర్, చంద్రశేఖర్, టేకులపల్లి రాంచందర్, దాసరి కర్ణ, మంగోల్ శివ, విఠల్‌యాదవ్, కట్ట బుచ్చన్న, మల్లేశ్, శంకర్, వాసు, చిరు పాల్గొన్నారు.

పార్కు అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

రాజీవ్ పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్

మల్లాపూర్, నవంబర్ 5 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని పార్కులలో అన్ని వసతులు కల్పించనున్నట్లు కార్పొరేటర్ జె. ప్రభుదాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఫస్ట్ ఫేస్ వద్ద రాజీవ్‌పార్కును సందర్శించారు. పార్కులో అభివృద్ధి పనులపై సమీక్షించి పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి స్థానికులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈ రూప, ఏఈ ప్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

పార్కులో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

జీఎంఆర్ కాలనీ పార్కులో అభివృద్ధిపనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ జితేంద్రనాథ్

మల్కాజిగిరి, నవందర్ 5: పార్కులలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ అన్నారు. మంగళవారం జీఎంఆర్ కాలనీలో రూ.13లక్షలతో అభివృద్ధిపనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హర్టికల్చర్ ఆఫీసర్ నవీన్, రమేశ్, గురునాథ్, రమేశ్‌రావు, నరేందర్‌రెడ్డి, బబ్లూ, రమ్నాథ్, జనార్దన్, రావత్, రమేశ్‌జాంగ్ర, పాండు, రంగారెడ్డి, చంద్రకళ, నరసమ్మ, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి

రామంతాపూర్, నవంబర్ 5 : నాణ్యతతో పనులు చేపట్టాలని కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ అన్నారు. హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డినగర్ వీధినంబర్ 9